పిచ్చుకను కాపాడుదాం

- అంతరించి పోతున్న మరో పక్షి జాతి
- నేడు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

గింజలను తింటున్న పిచ్చుకలు

పెంకుల కింద పిచ్చుక గూడు

ఫెన్సింగ్ వైర్ పై కూర్చున్న పిచ్చుక

బెజ్జూర్, మార్చి 19 : పిచ్చుకల జాతి అంతరించి పోతోంది. మన ఇంటి పరిసరాలలో కిచ కిచ మంటూ శబ్దాలు చేసే ఊర పిచ్చుకలు అంతరించి పోతున్న పక్షి జాతుల్లో చేరాయి. కిచ కిచ మంటూ శబ్దాలు చేస్తూ ధాన్యపు గింజలు, క్రిమి కీటకాలను కూడా ఆహారంగా తీసుకుంటాయి. ఇలా మనకు మేలు చేసే పిచ్చుకలు ప్రస్తుతం వ్యవసాయ భూముల్లో రసాయన ఎరువుల వాడకం పెరగడం మరియు రేడియేషన్ వలన ఇవి అంతరించి పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడే పిచ్చుకలను కాపాడు కోవలసిన బాధ్యత మనందరిపై ఉంది. అయితే పిచ్చుకలు అంతరించి పోవడానికి రకరకాల కారణాలతో పాటు పల్లెటూళ్లలో సీటీ కల్చర్ అనగా భవన నిర్మాణాలు చేట్టడం వలను పిచ్చుకలు గూళ్ల కట్టుకోవడంలో ఇబ్బంధులు ఏర్పడి అవి మనకు దూరమవుతున్నాయని చెప్పవచ్చు. పెంకుటిళ్ల చూరులలో అవి ఎక్కువ గూళ్లు కట్టుకోవడానికి వీలుండేది . అందుకని భవనాలు నిర్మంచుకునేవారు పిచ్చుకల గూళ్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంది అదే విధంగా విధంగా పిచ్చుకలకు ఆహారంగా ధాన్యం వేయడం నీటి తొట్లెలు ఏర్పాటు చేయడం వలన వాటిని కాపాడు కోవచ్చు రేడియేషన్, వాయు కాలుష్యం వలన పిచ్చుకల్లో సంతానోత్పత్తి తగ్గుతున్నట్లు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. పిచ్చుకలను కాపడు కోవడానికి ప్రభుత్వం తగిన అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. అందుకే మార్చి 20 న ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహిస్తున్నారు.

బాధిత మహిళలకు అండగా 'సఖీ'

సఖీ కేంద్ర నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దౌత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 19: మహిళలకు సఖీ కేంద్రంలో ఆశ్రయం కల్పించి న్యాయం చేస్తామని కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత మహిళలకు సఖీ కేంద్రంలో ఆశ్రయం కల్పించి అవసరమైన సేవలు అందించడం జరుగుతుందని, సఖీ కేంద్రంలో న్యాయ, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో మహిళలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరం అయిన వారికి కౌన్సెలింగ్ అందించి ఆత్మస్థైర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సఖీ కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

బాల్య వివాహాల నియంత్రనకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల బాల రక్షాభవన్‌ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కొరకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బాలల సంరక్షణ కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఏర్పాటు చేయడం జరిగిందని, ఫిర్యాదులు, సమాచారం అందించేందుకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామ, మండల స్థాయి బాలల సంరక్షణ కమిటీల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. బాలల హక్కుల చట్టం ప్రకారం బాల కార్మికులను పనిలో ఉంచినట్లయితే సంబంధిత సంస్థల యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బాల రక్ష భవన్ ద్వారా నిర్వహించే విధులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, డీసీపీవో మహేష్, బాల రక్ష భవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఆర్ ఆర్. కాలనీలో గల ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు, గదులు, రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులు, కిశోర బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ అధికారులు, సిబ్బంది తమ కేంద్రం పరిధిలోని పిల్లల బరువు, ఎదుగుదల, మానసిక పరిస్థితులపై పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన పోషకాహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సకాలంలో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ కేంద్రం టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీలు చేయాలి

వాంకిడి, మార్చి19 : సరిహద్దు నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కుమ్రం భీం కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో వాంకిడి మండల కేంద్రంలోని సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను మంగళవారం సాయంత్రం అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వాహనాల నమోదు చేస్తున్న రికార్డులను పరిశీలించారు. తనిఖీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.

గంజాయి స్వాధీనం

వాంకిడి, మార్చి19 : మహారాష్ట్ర నుంచి బస్సులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని సోమవారం రాత్రి వాంకిడి పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ సాగర్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన కోట మహేశ్ మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు చెందిన దిలీప్ యాదవ్ వద్ద నుంచి రూ.10 వేలు చెల్లించి కిలో గంజాయి కొనుగోలు చేశాడు. వాంకిడి బస్‌స్టాప్ వద్ద రాత్రి బ్యాగ్ పట్టుకొని అనుమానాస్పదంగా కనిపించడంతో కోట మహేశ్‌ను పోలీసులు తనిఖీ చేయగా, కిలో గంజాయి లభించిందని సీఐ పేర్కొన్నారు. మహేశ్, దిలీప్ యాదవ్ పై కేసు నమోదు చేశామని తెలిపారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య

వాంకిడి, మార్చి19 : మండలంలోని ఖమానకు చెందిన టిప్లె శంకర్ (42) సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ సాగర్ తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ కొన్నేళ్ల నుంచి కడుపునొప్పితో బాధపడుతున్నాడు. కడు పునొప్పి భరించలేక మద్యానికి అలవాటు పడ్డాడు. మద్యం మానేసి దవాఖానకు వెళ్లి వైద్యం చేయించు కోవాలని కుటుంబ సభ్యులు పలు మార్లు సూచించిన పట్టించుకోలేదు. సోమవారం సాయంత్రం శంకర్ మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య మందలించింది. ఉదయం శంకర్ చిన్న కొడుకు శ్రీనివాస్ పొలం పనులకు వెళ్లగా తండ్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని గుర్తించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు.

విద్యార్థులకు అరటి పండ్ల పంపిణీ

పెంచికల్ పేట్, మార్చి19 : మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పది పరీక్ష కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో గంగా సింగ్ పరిశీలించారు. పది పరీక్షలకు 143 మంది విద్యార్థులకు 100 శాతం విద్యార్థులు హాజరైనట్టు చీఫ్ సూపర్డెంట్ గోపాల్ తెలిపారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు నౌనూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అరటి పండ్లను అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సాజిత్, నాయకులు తిరుపతి, రమేష్, యువకులు మరి యు విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియా లో సింగరేణి డైరక్టర్ పర్యటన

ఖైర్‌గూడ ఓసీపీ వ్యూ పాయింట్ వద్ద సింగరేణి డైరక్టర్ శ్రీనివాస్, పక్కన ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, మార్చి 19 : బెల్లంపల్లి ఏరియా లో మంగళవారం సింగరేణి డైరక్టర్ శ్రీనివాస్ పర్యటించినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా ఖైర్‌గూడ ఓసీపీని సందర్శించి పని స్థలాలు పరిశీలించటంతో పాటు ఖైర్‌గూడ ఓసీపీ నుంచి డోర్లి 1 వెళ్లు డైవర్షన్ రోడ్డు, ఉల్లిపీట వంతెన పనులు పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఏరియా ఉన్నత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉత్పత్తి, ఉత్పాదకత పై ప్రత్యేక దృష్టి సారించాలని బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించటం కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం రవి ప్రసాద్, ఏరియా ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేందర్, ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ, ఏజీఎం తిరుమల్‌రావు, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, సివిల్(ఎస్ఈ) షేక్ మదీనా బాషా, మేనేజర్ ప్రవీణ్ ఫాటింగ్, సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్‌రావు, అడిషనల్ మేనేజర్ మధుసుదన్, సివిల్(ఈఈ) రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష సమావేశం

ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్పీ సురేశ్ కుమార్

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 19: జిల్లాలోని పోలీస్ అధికారులు రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేసే మందు, డబ్బు ఇతర సామగ్రి జిల్లాలో ప్రవేశించకుండ అప్రమత్తంగా ఉండాలని వివిధ శాఖల సమన్వయంతో చెక్ పోస్ట్ లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుకు పరిష్కారం అందించిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, కాగజ్ నగర్ డీఎస్పీ కరుణకర్, స్పెషల్ బ్రాంచ్ సీఐ రాణా ప్రతాప్ తదితరులు ఉన్నారు.

వార సంతల వేలం వాయిదా

జైనూర్, మార్చి 19 : మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో బుధవారం నిర్వహించాల్సిన వారపు సంతల వేలంపాట అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. తిరిగి వేలంపాట నిర్వహించే తేదీని ప్రకటిస్తామని, ప్రజలు వేలంలో పాల్గొనే వేలందారులు, నాయకులు, ప్రజలు గమనించాలని ఈవో శ్రీనివాస్ రెడ్డి కోరారు.

సమస్యలపై స్పందించకుంటే సమ్మె తీవ్రతరం

సమావేశంలో మాట్లాడుతున్న లారీ ఓనర్స్, బస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్ బాబు

కాగజ్‌నగర్, మార్చి 19: కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందని లారీ ఓనర్స్, బస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్ బాబు ఆరోపించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని అసోసియేషన్ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మూతబడ్డ పేపర్ మిల్లు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు రాయితీ కల్పించి తెరిపిస్తే మిల్లు యాజమాన్యం స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వకుండ లారీ కార్మికులకు, ఓనర్స్‌కు తీరని నష్టం చేస్తుందన్నారు. పలు సమస్యల పరిష్కారం కోసం ఎదిరిస్తే అక్రమ కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. లారీ యాజమానుల సమస్యల పరిష్కారం కోసం అప్పటి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డివిజన్ స్థాయి అధికారుల సమక్షంలో చర్చలు జరిపినప్పటికి యాజమాన్యం తన మొండి వైఖరి వీడడం లేదని వాపోయారు. ఉత్పత్తి ఆధారంగా లారీలకు లోడింగ్ ఇస్తామని చెప్పి దాటవేత ధోరని అవలంబిస్తుందన్నారు. 30 శాతం లారీ కిరాయి పెంచాలని డిమాండ్ ఉన్నప్పటికి పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనల ప్రకారం కిరాయి చెల్లించకుండానే అదనంగా కిరాయి చెల్లిస్తున్నామని యాజమాన్యం దుష్ప్రచారం చేస్తుందన్నారు. మిల్లులో లోడ్ అయిన వాహనం కాంటా చీటి ఆధారంగా కిరాయి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టె విధంగా ఓవర్ లోడ్ వాహనాలు వెళుతున్నాయన్నారు. ఈ విషయమై కలెక్టర్‌తో పాటు డీటీవోకు ఫిర్యాదు చేశామన్నారు. లారీ అన్‌లోడ్ భారం కూడ అదనంగా భరించాల్సి వస్తుందన్నారు. సరుకు తెప్పించి వాళ్లే అన్‌లోడింగ్ చార్జీ చెల్లించాలన్నారు. ఇండస్ట్రీయల్ యాక్ట్ ప్రకారం క్యాంటీన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికి మిల్లులో క్యాంటీన్ ఏర్పాటు చేయకపోవడం చాల బాధకరమన్నారు. మిల్లులో క్యాంటీన్ లేకపోవడంతో వందల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే లారీ డ్రైవర్‌లకు చాల ఇబ్బంది అవుతుందన్నారు. నియమ నిబంధనలు ఉల్లఘిస్తు నిరంకుశంగా మిల్లు యాజమాన్యం వ్యవహరిస్తుందని, రెండు రోజుల్లో లారీల ఇతరాత్ర సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే సమ్మె 14వ రోజుకు చేరుకుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో లారీ ఓనర్స్, బస్ వెల్ఫేర్ అసోసియేన్ ప్రతినిధులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

ఉచిత శిక్షణ-ఉపాధి

jobs Apply Now!

★Solar, 5G, Drone, Hardware లతో పాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cont: PMKK, కోటక్ మహీంద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 7095780999, 7095906999, 7095807999.
NTK-311116

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 19: రాష్ట్రంలోని ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలు మరియు 7 నెలల పీఆర్‌సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పవన్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్షణమే జీతాలు ఇవ్వకుంటే ఈ నెల 22 వ తేదీ నుంచి విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెండో ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, కోశాధికారి సునీత, ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రెసిడెంట్ షకీల్, కార్యదర్శి వెంకటేష్, నాయకులు మమత తదితరులు ఉన్నారు.

రెబ్బెనలో..


రెబ్బెన పీహెచ్‌సీలో వైద్యాధికారి సుజిత్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

రెబ్బెన, మార్చి 19 : ఎన్‌హెచ్‌ఎం స్కీంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి సుజిత్‌కు వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడారు. మూడు నెలల వేతనాలు, పీఆర్సీ ఏరియార్స్ డబ్బులు చెల్లించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కాలయాపన చేస్తున్నారని, ఈ నెల 22వ తేదిలోపు వేతనాలు, ఏరియార్స్ బకాయిలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రమీల, ఎన్‌హెచ్ఎం డాక్టర్ సుప్రియ, సిబ్బంది రేణుక, ఝాన్సీ, సరిత, విజయలక్ష్మి, మండల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధిహామీ'లో పనులు కల్పించాలి

ఈజీఎస్ పనుల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు

కెరమెరి, మార్చి 19 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ప్రతి కూలీకి వంద రోజులు పనులు కల్పించేలా చూడాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద సాకడలో చేస్తున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజీఎస్ పథకంలో పని చేసే కూలీలకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ ఇబ్బందులు లేకుండా చేయాలని టీఏ, ఎఫ్ఏలకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది కూలీలు ఉన్నారు.

పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

గోలేటి లో ఆవులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారి సాగర్

రెబ్బెన, మార్చి 19 : పశు సంపద కలిగిన ప్రతి ఒక్కరూ పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని రెబ్బెన పశు వైద్యాధికారి సాగర్ తెలిపారు. మండలంలోని గోలేటిలో మంగళ వారం పశు వైద్య శిబిరం నిర్వహించి 324 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కౌటాల, మార్చి 19 : మండలంలోని పశు వైద్యాధికారి శ్రీకాంత్ మంగళవారం మండలంలోని వీరవెల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రతి రైతు వారి యొక్క పశువులు, గేదెలకు తప్పకుండా ఈ టీకాలు వేయిం చాలని ఆయన సూచించారు. సిబ్బంది రాజన్న, ప్రకాష్, శోభన్ బాబు, సందీప్, బిక్షపతి, రైతులున్నారు.

శనగ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జైనూర్, మార్చ్ 19 : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్క్ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మార్క్‌ఫ్రెండ్ సహకార సంఘం సౌజన్యం తో జైనూర్ గోదాంలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం డీఎం ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ధాన్యం క్వింటాలుకు 5,440 మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన శనగ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని తగిన మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సహకార చైర్మన్ కొడప హను పటేల్, సహకార బ్యాంకు మేనేజర్ సత్య శివాలిని, సహకార సీఈఓ జనార్ధన్ సోన్ కాంబ్లే, ప్రకాష్, పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

బాలింతలకు సీమంతం చేస్తున్న అంగన్‌వాడీలు

బెజ్జూర్, మార్చి 19 : పోషకాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని ఐసీడీఎస్ సిర్పూర్ ప్రాజెక్టు సీడీపీవో విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం మండలంలోని సోమిని రైతు వేధికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడరు. ఈ సందర్భంగా సర్కారు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పోషకాహారాలను బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలు తీసుకోవడం వలన రక్తహీనతను అధిగమించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సోమిని, మొగవెల్లి, తలాయి తదితర అంగన్‌వాడీ కేంద్రాలకు సంబం ధించిన గర్భిణులకు సీమంతం కార్యక్రమాలను నిర్వహించారు. గర్భిణులు స్థానికంగా లభించే జొన్నలు, సజ్జలు రాగులు తదితర ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. దీంతో పుట్టబోయే బిడ్డ మరియుతల్లి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అదే విధంగా బాలింతలు సైతం అంగన్ వాడీ కేంద్రాలలో లభించే పోషకాహారాలతో పాటు స్థానికంగా అభించే చిరు ధాన్యలు, పోషకాహారాలను తీసుకోవాలన్నారు. చంటి పిల్లలకు ముర్రు పాలు పట్టడం వలన వెల కట్టలేని రోగనిరోధక శక్తిని కలిగించే మిటమిన్లు లభిస్తాయన్నారు.అదే విధంగా పిల్లలకు తప్పకుండా టీకాలు ఇప్పించాలన్నారు. సర్కారు దవాఖానలోనే సుఖ ప్రసవం జరిగేలా చూడాలన్నారు. పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వేజర్ కరుణ, అంగన్‌వాడీలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, కిషోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

ఇరు వర్గాలపై కేసు

కాగజ్‌నగర్, మార్చి 19: కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటి వైస్ చైర్మన్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడిపై మంగళవారం కేసునమోదు చేసినట్లు పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు. పేపర్ మిల్లు ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసినట్లు సీఐ స్పష్టం చేశారు. పేపర్ మిల్లుకు సంబంధించిన ఆస్తిని నష్టపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ కమి షనర్ పేపర్ మిల్లు ప్రతినిధులపై ఫిర్యాదు చేసినట్లు సీఐ స్పష్టం తెలిపారు. మున్సిపల్ కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడలను తొలగించాలని పలు మార్లు మిల్లు ప్రతినిధులకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంత కు రోడ్డుకు అడ్డుగా ఉన్నా గోడలను తొలగించకపోవడంతో ఈ నెల 18న గోడల ను తొలగించడం జరిగిందన్నారు. గోడలు తొలగించేక్రమంలో మిల్లు ప్రతినిధులు విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తు, దుర్భాశలా డారని, కులం పేరుతో దూశించారని ఈ నేపథ్యంలో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాడం జరిగిందన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కాగజ్‌నగర్, మార్చి 19 : కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నా విద్యార్థులు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డీ లక్ష్మీనరసింహం మంగళ వారం తెలిపారు. విద్యార్థులకు పరిశోధన నైపుణ్యాలను పెంపొందించడానికి కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించినట్లు స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ విభాగంలో రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి ఎంపికైనట్లు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సానియా సమ్రీన్, నీరజా, సౌందర్య, విజయ్, రహమత్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

కొత్మీర్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

దహెగాం, మార్చి19 : పోలింగ్ కేంద్రాల్లో పది రోజుల్లో అవసరమున్న సౌకర్యాలను కల్పించాలని ఎంపీడీవో రాజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బీబ్రా, పెసర్‌కుంట, కోత్మీర్, బోర్లకుంట, ఇట్యాల, గౌరెగ్గు, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి కేంద్రంలో నీటి సౌకర్యం, విద్యుత్, వికలాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలని పీఆర్ ఏఈ, సదరు పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు.